బస్‌షెల్టర్లు లేక ప్రయాణికుల పాట్లు!

ఎండలోనే బస్సుల కోసం ఎదురుచూపులు

- ఆధునీకరణ పేరుతో కూల్చివేత
- పలుచోట్ల స్థలం కబ్జా
- సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకోని యంత్రాంగం

ఓ పక్క మారుమూల పల్లెటూర్లలో సైతం బస్‌షెల్టర్లను నిర్మిస్తుండగా.. జంట సర్కిళ్ల పరిధిలో మాత్రం ప్రయాణికులకు నిలువ నీడ ఉండటం లేదు. ఆధునీకరించేందుకు బస్ షెల్టర్లను కూల్చివేశారు. సంవత్సరాలు గడుస్తున్నా మళ్లీ ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అటు జీహెచ్‌ఎంసీ, ఇటు ఆర్టీసీ అధికారుల మధ్య సమన్వయం లోపించడంతో ప్రయాణికులకు కష్టాలు తప్పడం లేదు.

– రంగారెడ్డినగర్



షాపూర్‌నగర్ ప్రధాన రోడ్డులో ఎండలో వేచి చూస్తున్న ప్రయాణికులు



రంగారెడ్డినగర్‌లో బస్‌షెల్టర్ ప్రాంతంలో వెలిసిన డబ్బాలు, వాహనాల పార్కిగ్

బస్‌షెల్టర్ స్థలం కబ్జా

జగద్గిరిగుట్ట– ఐడీపీఎల్ రోడ్డులోని రంగారెడ్డిన గర్‌ను ఆనుకుని ఉన్న బస్‌షెల్టర్‌ను అధికారులు కూల్చివేశారు. ఇది జరిగి రెండేళ్లు కావస్తున్నా నేటి వరకు మళ్లీ ఏర్పాటు చేయలేదు. దీంతో ఆ ప్రాంతంలో డబ్బాలు వెలిశాయి. ప్రయాణికులు నిలువడానికి చోటు లేకుండా క్రేన్‌లు, ఆటోలు పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ఈ ప్రాంతంలో ఒక ప్పుడు బస్‌షెల్టర్ ఉండేదా? అన్నట్లుగా ఆనవాళ్లు లేకుండా పోయాయి. ప్రయాణికులు సమీపం లోని చెట్ల కింద నిలుచుని బస్సుల కోసం వేచి చూడాల్సి వస్తోంది..

అవసరం లేని చోట ..

ప్రయాణికులు ఉండే ప్రాంతాల్లో సరైన బస్‌షెల్టర్లు ఏర్పాటు చేయని అధికారులు లేని చోట్ల పక్కా షెల్టర్లను ఏర్పాటు చేయడం విమర్శలకు తావిస్తోం ది. షాపూర్‌నగర్– చింతల్ ప్రధాన రోడ్డులోని హెచ్ ఎంటీ కార్యాలయం, కుత్బుల్లాపూర్ సర్కిల్ చౌర స్తాల్లో బస్‌షెల్టర్లను ఏర్పాటు చేసి అడ్వర్‌టైజ్‌మెంట్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు.

నిలువ నీడలేక..

షాపూర్‌నగర్ ప్రధాన రోడ్డులోని బస్‌షెల్టర్‌ను రెం డు నెలల క్రితం జీహెచ్‌ఎంసీ అధికారులు తొలగిం చారు. నిత్యం ఈ బస్టాప్ జీడిమెట్ల పారిశ్రామిక వాడ, సమీప బస్తీలకు చెందిన ప్రయాణికులు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. బస్‌షెల్టర్‌ను తొలగించడంతో ఎండలోనే నిలబడుతున్నారు.

త్వరలోనే పునరుద్ధరిస్తాం

ఇప్పటికే జీహెచ్‌ఎంసీ కేంద్ర కార్యాలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. గాంధీనగర్, షాపూర్‌నగర్ ప్రాంతాల్లో బస్‌షెల్టర్లను ఏర్పాటు చేసేందుకు ట్రాఫిక్ పోలీస్ అధికా రుల నుంచి పత్రాలు కూడా పొందాము. నెల రోజుల క్రితమే జీహెచ్‌ఎంసీ అధికా రులు సైతం కొలతలు తీసుకెళ్లారు. త్వరలోనే బస్‌షెల్టర్ల ఏర్పాటుతో పాటు బెంచీలను అందుబాటులోకి తెస్తాం. రంగారెడ్డినగర్ బస్‌షెల్టర్ విషయం తమ దృష్టికి రాలేదు.

–ఆంజనేయులు, జీడిమెట్ల డిపో మేనేజర్



గాంధీనగర్ ప్రధాన రోడ్డుపై..

గాంధీనగర్ ప్రధాన రోడ్డుపై ఏర్పాటు చేసిన బస్‌షెల్టర్‌ను ఆధునీకరణ పేరుతో జీహెచ్‌ఎంసీ అధికారులు కూల్చివేశారు. సుమారు మూడేళ్లుగా షెల్టర్ లేకపోవడంతో స్థానికులు కట్టెలపై తాత్కాలి కంగా ఏర్పాటు చేశారు. ఇటీవల ఈదురు గాలులతో కూడిన వర్షంతో సదరు షెల్టర్ కుప్పకూలింది. దీంతో ఎండలోనే మహిళలు, వృద్ధులు బస్సుల కోసం వేచి చూస్తున్నారు. సంక్షేమ సంఘం ప్రతినిధులు పలు మార్లు వినతిపత్రాలు అందజేసిన ఫలితం లేదు.



షాపూర్‌నగర్- చింతల్ రోడ్డులో అవసరం లేని ప్రాంతంలో ఏర్పాటు చేసిన బస్‌షెల్టర్

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుం టున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూ ర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియో జకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు గురువారం ఆయనను కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంబంధిత అధికారు లతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

బచ్‌పన్ ప్లేస్కూల్‌లో స్విమ్మింగ్ పూల్ యాక్టివిటీ



కుత్బుల్లాపూర్: చింతల్ వేంకటేశ్వర నగర్‌లోని బచ్‌పన్ ప్లే స్కూల్‌లో గురువారం చిన్నారులకు స్విమ్మింగ్ పూల్ యాక్టివిటీని నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన తాత్కాలిక స్విమ్మింగ్ పూల్‌లోని నీటిలో ప్రీ ప్రైమరీ విద్యా ర్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పూర్ణిమ మాట్లాడుతూ.. మండుతున్న ఎండ లతో ఉపశమనం కల్పించేందుకు చిన్నారులకు స్విమ్మింగ్ పూల్ యాక్టివిటీ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల వేతన ఒప్పందం



వేతన ఒప్పందంలో పాల్గొన్న యాజమాన్యం, నాయకులు

కుత్బుల్లాపూర్: కార్మికుల సంక్షేమం కోసం పాటుపడతామని, వారికి వేతన ఒప్పంద విష యంలో యాజమాన్యంతో మాట్లాడి మెరుగైన ఒప్పందాన్ని చేసుకున్నామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి అన్నారు. కొం పల్లి మున్సిపల్ పరిధిలోని హిల్టన్ టొబాకో కంపెనీ కార్మికుల వేతన ఒప్పందం గురు వారం జరిగింది. వేతన ఒప్పందం ఈనెల 1 నుంచి 2028 మార్చి 31 వరకు కొనసాగే విధం గా అంగీకారం తెలిపారు. ఈ విషయంపై కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం లో ఎస్ మల్లేశం, జయేందర్, బీజేపీ నేత జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



చెక్కు అందజేస్తున్న కార్పొరేటర్లు జగన్, సత్యనారాయణ

కుత్బుల్లాపూర్: సంక్షేమ పథకాలను సద్విని యోగం చేసుకోవాలని కార్పొరేటర్లు జగన్, సత్యనారాయణ అన్నారు. గురువారం చింత ల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎన్టీ ఆర్ నగర్‌కు చెందిన నాగభూషణానికి రూ.1.15 లక్షలు, అదే విధంగా సత్యజిత్‌రౌత్‌కు రూ.1.50 లక్షల చెక్కులను అందజేశారు. కార్య క్రమంలో మాజీ కార్పొరేటర్లు కె.ఎం.గౌరీష్, సురేష్‌రెడ్డి, బీఆర్‌ఎస్ డివిజన్ల అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, లక్ష్మీనారాయణ, గుమ్మడి మధుసూదన్‌రాజు, సదానంద్‌చారి, మధు, బాలయ్య, ఇస్మాయిల్, వెంకటేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రదాడిని ఖండిస్తూ ర్యాలీ



కుత్బుల్లాపూర్: ఉగ్రదాడిని ఖండిస్తూ గురు వారం జీడిమెట్ల డివిజన్ ఉడ్స్ కాలనీ వాసులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఉగ్రదాడి చాలా హేయమైన చర్య అని, దాడిలో మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకో వాలని పలువురు కోరారు.

కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి



జగద్గిరిగుట్ట: కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ, లోకసభ పక్ష నేత రాహుల్ గాంధీలపై ఈడీ చార్జిషీటు వేయడం కక్ష సాధింపు చర్య అని, కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్యగౌడ్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూంనగర్‌లో మాజీ కౌన్సిలర్ వరమ్మ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వ హించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కేసును ఉపసంహ రించుకోవాలని, లేని పక్షంలో ప్రజాగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో గూడ ప్రవీణ్‌గౌడ్, మహేష్, లక్ష్మి, సులోచన, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నాలా కల్వర్టు విస్తరణ పనులు పూర్తి



రంగారెడ్డినగర్: అసంపూర్తిగా వదిలేసిన నాలా కల్వర్టు బ్రిడ్జి పనులు ఎట్టకేలకు పూర్తయ్యాయి. కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం నుంచి కుత్బు ల్లాపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డును 3 సంవత్సరాల క్రితం విస్తరించారు. ఈ మార్గంలోని నాలా ప్రాంతం లో కల్వర్టు వద్ద మాత్రం సదరు కాంట్రాక్టర్ విస్తరణ చేపట్టలేదు. దీంతో కల్వర్టు ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా కుంచించుకు పోవడం, సమీపంలో వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో వాహనదా రులు ప్రమాదాల భారిన పడుతున్నారు. ఈ విష యమై సాక్షి పలుమార్లు కథనాలు ప్రచురించడంతో కల్వర్టు విస్తరణ చేపట్టి అందుబాటులోకి తీసుకువ చ్చారు. అయితే కల్వర్టు సమీపంలో ఫుట్‌పాత్‌ను ఆనుకుని గుంతలు గ్రావెల్‌తో పూడ్చకుండా వది లేశారు. దానిని కూడా పూర్తిచేసి ఇబ్బందులు తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

ఉగ్రదాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలి

జీడిమెట్ల : పాకిస్తాన్ తీవ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ అమరులైన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కాశ్మీర్లో జరిగిన మారణ హోమాన్ని తీవ్రం గా ఖండించారు. గురువారం సాయంత్రం సుచిత్ర చౌరస్తా నుంచి జీడిమెట్ల గాం ధీ విగ్రహం వరకు పెద్ద ఎత్తున క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మతోన్మాద పాకిస్తాన్ తీవ్రవాద శక్తులను సమూలంగా ఏరివేయాలని పిలుపునిచ్చారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేశారు. సుచిత్ర చౌరస్తా నుంచి భారీ ర్యాలీ నిర్వ హించి జీడిమెట్ల చౌరస్తాలోని గాంధీ విగ్రహం దగ్గర మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం మృతులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో భీమా ప్రైడ్ గేటెడ్ కమ్యూనిటీ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, టీఎస్‌ఆర్ నార్త్ సిటీ రెసిడెన్సీ అధ్యక్షుడు అశోక్ రెడ్డి తన బృందంతో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.



కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల నిరసన

కేపీహెచ్‌బీకాలనీ: జేఎన్‌టీయూహెచ్ క్యాంపస్‌లో గురువారం కాంట్రాక్ట్ అసి స్టెంట్ ప్రొఫెసర్‌ల నిరవధిక సమ్మె కొనసాగింది. 6వ రోజు దిష్టిబొమ్మ దహనం చేశారు. కాంట్రాక్ట్ పద్ధతిలో సేవలందిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ లను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పం దించే వరక తమ ఆందోళనలు కొనసాగుతాయని తెలిపారు.

కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి



నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: సంక్షేమ సంఘం సభ్యులు ఒక్కతాటిపై ఉంటూ కాలనీలను అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివి జన్ శ్రీ రాఘవేంద్ర కాలనీ నూతన సంక్షేమ సంఘం సభ్యులు గురువారం వివేకానంద్‌ను కలిశారు. సంక్షేమ సంఘం సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో కాలే నాగేష్, కాలే గణేష్, బాల మల్లేష్, శ్రీకాంత్, శ్రీరాఘ వేంద్ర కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నారాయణ, ప్రధాన కార్యదర్శి ఉమాపతిరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రావు, కోటేశ్వరరావు, ఉపా ధ్యక్షులు సతీష్, కోశాధికారి ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టాపర్స్‌ను అభినందించిన అడిషనల్ కలెక్టర్

మూసాపేట: కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల టాపర్స్‌గా నిలిచిన విద్యార్థినులను అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా గురువారం అభినందించారు. జ్యోతి, ఎంపీసీ మొదటి సంవత్సరం 466 మార్కులు, ప్రియాంక, బైపీసీ 990 మార్కులు సాధించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంక టయ్య, విద్యార్థినుల తండ్రులు అనంతయ్య, మనోజ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్: ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. గురువారం షాపూర్‌నగ ర్‌లోని ఆయన నివాసంలో వివిధ కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు కలిసి సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమానికి కాం గ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై ఆయన సంబం ధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరారు.



సమస్యలపై అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

నాలా డీసిల్టింగ్ పనుల పరిశీలన

చింతల్: చింతల్ డివిజన్ పరిధి రంగానగర్‌లో నాలా డీసిల్టింగ్ పనులను గురువారం కార్పొరే టర్ రషీదాబేగం అధికారులతో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాలాలో పూడిక పేరుకుపోవడంతో తరచూ డ్రైనేజీ లైన్‌లు జామ్ అవుతున్నాయని, త్వరి తగతిన చెత్తాచెదారాలను తొలగించి సమస్యను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈలు అశోక్, నాగరాజు, రంగానగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వరప్రసాద్, రాఘవులు, రామ్ ప్రసాద్, నర్సయ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్

భూ సమస్యల పరిష్కారానికే ‘భూ భారతి’

మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

రైతులకు చట్టంపై అవగాహన



భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ గౌతమ్

కీసర: భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకువచ్చిం దని, దీనిపై ప్రతిఒక్కరూ అవగాహన పెం పొందించుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచించారు. మండలంలోని చీర్యాల చౌరస్తాలోగల జయమోహన్ గార్డె న్‌లో వివిధ గ్రామాల రైతులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సం దర్భంగా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ.. ధరణి పోర్టల్ వల్ల ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అనుభవజ్ఞులైన రిటైర్డ్ ఉద్యోగులు, నిపు ణులతో చర్చించి ఈ చట్టాన్ని రూపొందిం చిందన్నారు. ధరణిలో రెవెన్యూ అధికారు లకు ఎలాంటి అధికారాలు, హక్కులు లేకుం డా ఉండేదని దీంతో ప్రతి సమస్యకు రైతులు కోర్టుకు వెళ్లాల్సి ఉండేదన్నారు. అయితే కొత్తగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంలో తహసీల్దార్ నుంచి సీసీఎల్‌ఏ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేలా వెసులుబాటు కల్పించామన్నారు. భూ భార తిలో ఆధార్ తరహాలో భవిష్యత్తులో శాటి లైట్ ఆధారంగా భూమికి సంబంధించి, సర్వే చేసి కొలతలు, హద్దుల వంటి సమగ్ర మైన వివరాలతో భూధార్ తీసుకురాను న్నదని అది విజయవంతమైతే భవిష్యత్తు తరాలకు ఎలాంటి భూ ఆక్రమణ సమస్యలు ఉండబోవన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో 4 మండలాల్లో పైలట్ ప్రాజెక్టు కిం ద ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తోందని, త్వరలో అన్ని జిల్లాలోనూ అమ లవుతుందని, అప్పుడు గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖా స్తులు స్వీకరించి భూ సమస్యలు పరిష్కరిం చేందుకు చర్యలు చేపడుతామన్నారు. కొత్త చట్టం వల్ల భూ సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయన్నారు.


మహీంద్రా షోరూంలో అగ్ని ప్రమాదం

సర్వీసింగ్‌కు వచ్చిన రెండు కార్లు దగ్ధం

నిజాంపేట్ : బాచుపల్లిలోని మహీంద్రా షోరూంలో గురువారం తెల్లవారు జామున జరి గిన షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపిం చాయి. ఈ ఘటనలో రెండు కార్లు దగ్ధ మయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం.. బాచుపల్లి రేణుకా ఎల్లమ్మ కాలనీ దగ్గరలో మియాపూర్ హైవే పై భారీ షెడ్ నిర్మించి అం దులో టాటా మోటర్స్, మహీంద్రా మోటర్స్ సర్వీస్ స్టేషన్‌లు నిర్మించారు. మంటలు వ్యాపిం చడంతో సమాచారం అందుకున్న ఫైర్‌స్టేషన్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చింది. అప్పటికే సర్వీసింగ్ కోసం వచ్చిన ఇద్దరి కస్ట మర్ల కార్లు దగ్ధమాయ్యియి. ఇతర సామాగ్రి సైతం దగ్ధమయ్యాయి.

కస్టమర్స్‌కు నిర్లక్ష్యంగా సమాధానం..

సదరు వాహనాలు కాలిపోయిన కస్టమర్స్ మా వెహికల్స్ మాకు కావాలని అడిగితే సర్వీస్ స్టేషన్ నిర్వాహకులు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసి వస్తే ఇస్తాం, లేకుంటే లేదు అనడంతో కస్టమర్స్‌కు మహీం ద్రా సర్వీస్ స్టేషన్ నిర్వాహకులకు కొద్ది సేపు వాగ్వివాదం జరిగింది.



దగ్ధం అయిన రెండు కార్లు